# బిఆర్ఎస్ కౌన్సిలర్లపై దుష్ప్రచారాన్ని

# తీవ్రంగా ఖండిస్తున్నాం..

- సిపిఐ నుండి వచ్చిన కౌన్సిలర్లు జంపు జిలానీలంటూ తప్పుడు వార్తలు తగదు
- తప్పుడు వార్తలు, అభూత కల్పనలు ప్రచారాలు మానుకోవాలి
- లేకుంటే కోర్టులో కేసులు వేస్తాం
- చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి, బి.ఆర్.ఎస్ కౌన్సిలర్ల హెచ్చరిక




**కొత్తగూడెం, డిసెంబర్14(కెరటం ప్రతినిధి)**

బిఆర్ఎస్ కౌన్సిలర్లు.. సిపిఐ నుంచి బిఆర్ఎస్ సిద్ధాంతాలు, ఆనాటి ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ రాష్ట్ర సమగ్ర అభివృద్ధి, ప్రజాసంక్షేమం కోసం సాగిస్తున్న కార్యక్రమాలు నచ్చి పార్టీలో చేరిన వారు తిరిగి సిపిఐలో చేరుతున్నారని కొంతమంది పనిగట్టుకుని తప్పుడు వార్తలు ప్రచారాలు చేస్తున్నారని దీని తీవ్రంగా ఖండిస్తున్నామని కొత్తగూడెం మున్సిపల్ చైర్పర్సన్, బిఆర్ఎస్ జిల్లా నాయకురాలు కాపు సీతాలక్ష్మి, ఆ పార్టీ కౌన్సిలర్లు తీవ్రంగా ఖండించారు. గురువారం నాడు బిఆర్ఎస్ కౌన్సిలర్లు నాయకులు తెలంగాణ భవన్లో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్ పర్సన్, కౌన్సిలర్లు మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థలో రాజ్యాంగం కల్పించిన హక్కుల్లో భాగంగా ప్రతి మనిషికి స్వేచ్ఛ ఉంటుందని, దాన్ని హరించే హక్కు ఎవరికీ ఉండదని వారు గుర్తు చేశారు. అనేక పార్టీలకు చెందిన వారు అనేకమంది నాయకులు అనేక కారణాల వలన వారికి నచ్చిన పార్టీల్లోకి చేరటం ఆ పార్టీ సిద్ధాంతాల కోసం పనిచేయటం ప్రజాస్వామ్య ప్రక్రియలో భాగమని వారు స్పష్టం చేశారు. తప్పుడు ప్రచారాలు మానుకోవాలని వారు హితవు పలికారు.

కానీ కొంతమంది పనిగట్టుకుని కావాలని కక్షపూర్వకంగా కౌన్సిలర్లపై తప్పుడు వార్తలు తప్పుడు ఆరోపణలు, తప్పుడు ప్రచారాలు చేయటం మంచి పద్ధతి కాదని, ఎటువంటి ఆధారాలు లేకుండా ఆరోపణలు చేస్తే తప్పుడు ప్రచారాలు చేస్తే చట్ట ప్రకారంగా తగు చర్యలకు పూనుకోక తప్పదని.. కోర్టుల్లో కేసులు వేస్తామని వారు హెచ్చరించారు. టిఆర్ఎస్ కౌన్సిలర్లు నాయకులు అందరం ఐక్యంగా ఉన్నామని, ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎన్నికల్లో గెలుపు ఓటములు సహజమని, ఓడిన గెలిచిన ప్రజల సంక్షేమం కోసం కొత్తగూడెం అభివృద్ధి కోసం పనిచేస్తామని వారు ప్రకటించారు. ఈ సమావేశంలో బి ఆర్ ఎస్ కౌన్సిలర్లు కే. ధర్మరాజు, వై. శ్రీనివాస్ రెడ్డి, అంబుల వేణు, భోజన విజయ్ కుమార్, పి. సత్యనారాయణ చారి, మాచర్ల రాజకుమారి, కె. పరమేష్ యాదవ్, వేముల ప్రసాద్ బాబు, మరియు బి.ఆర్.ఎస్ నాయకులు ఎం ఏ రజాక్, మోరే రమేష్, ఎండి. యూసుఫ్, మాచర్ల శ్రీనివాస్, బ్యాండ్ దుర్గా, పిడుగు శ్రీనివాస్, కూరపాటి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.





# హత్య కేసులో ముగ్గురికి జీవితఖైదు..

**కొత్తగూడెం లీగల్, డిసెంబర్14(కెరటం ప్రతినిధి)**

ఒక వ్యక్తిని హత్య చేసిన కేసులో ముగ్గురికి జీవితఖైదును విధిస్తూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ గురువారం తీర్పు చెప్పారు.

తీర్పు వివరాలు ఇలా.. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆశ్వారావుపేట సాయిబాబా గుడి వద్ద నివాసము ఉంటున్న మడుపు పాపాచారీకి 857 చదరపు గజాల ఇంటి స్థలంను అమ్మమని అదే ప్రాంతానికి చెందిన బట్న సుబ్రమణ్యం, బట్న నాగసోమేశ్వరావు, తల్లి బట్న చిట్టమ్మతో పాటు ఆశ్వారావుపేట గ్రామపంచాయితీకి చెందిన షేక్ కమురుద్దిన్లు ఇంటి స్థలం అమ్మమని బలవంతం చేశారు. ఈ విషయంలో పలుమార్లు గొడవలు జరగడంతో పాటు పాపాచారీపై బెదిరింపులకు పాల్పడ్డారు. ఆ క్రమంలో పాపాచారీ తన స్థలాన్ని చదును చేయించి ఫెన్సింగ్ వేయించేందకు 2018 ఆక్టోబర్ 27 జెసీబీ పెట్టి చదును చేయిస్తుండగా అక్కడికి చేరుకున్న పాపాచారీ తన స్థలాన్ని చదును చేయించి ఫెన్సింగ్ వేయించేందకు 2018 ఆక్టోబర్ 27 జెసీబీ పెట్టి చదును చేయిస్తుండగా అక్కడికి చేరుకున్న ఆశ్వారావుపేట అటెండర్కాలనీకి చెందిన బట్న సుబ్రమణ్యం, బట్న నాగసోమేశ్వరావు, బట్న చిట్టెమ్మలు మాకు అమ్మకపోతే నిన్ను చంపైనా అక్రమించు కుంటామని బెదిరించారు. ఇలా బెదిరించి వెళ్లి మరుసటి రోజు (28-10-2018) తెల్లవారు జామున ఇంట్లో ఎవరు సమయంలో రెక్కి నిర్వహించి ఒక్కడు ఉన్నాడని నిర్ధారించుకున్నారు.



అతని ఇంట్లోకి పదునైన ఆయు ధాలతో బట్నసుబ్రమణ్యం, బట్న నాగసోమేశ్వ రావు, షేక్ కమురుద్దిన్లు ప్రవేశించారు. అనంతరం విచక్షణ రహితంగా తలభాగం మెడకు పదునైన ఆయుధంతో దాడిచేయడంతో అక్కడికక్కడే మరణిం చారు. మరణించాడని నిర్ధారించుకున్నాక నిందితులు ముగ్గురు అక్కడి పరరయ్యారు. పాపాచారీ కోసం స్నేహితుడు కిరణ్కుమార్ తెల్లవారు జామున రాగా ఇంటి విషయం తెలియజేశారు. అన్న హత్యకు గురైనట్లు గుర్తించి తమ్ముడు నాగ వెంకటరమణ (లాయర్) ఫిర్యాదు మేర కు.. తన అన్నయ్యకు ఆశ్వారావుపేట పోలీసు స్టేషన్ నలుగురు వ్యక్తులపై అనుమానం ఉందని ఫిర్యాదు చేశారు.

అప్పటి ఎస్ఐ వి. వెంకటేశ్వరావుకు ఫిర్యాదు తీసుకుని కేసు నమోదు చేశారు. అప్పటి ఇన్స్పెక్టర్ ఎం.అబ్బయ్య ధర్యాప్తు చేసి కోర్టులో చార్జీషీట్ను దాఖలు చేశారు. కోర్టులో 27 మంది సాక్షులను విచారించిన అనంతరం ముగ్గురు ర్యాప్తు నిందితులు సుబ్రమణ్యం, నాగసోమేశ్వరావు, షేక్ కమురుద్దిన్లపై నేరం రుజువు కాగా, జడ్జి ముగ్గురు నిందితులకు జీవితఖైదుతో పాటు మొత్తం రూ.7 వేల జరిమానా విధిస్తూ, భట్నా చిట్టెమ్మ పై నేరం రుజువు కాక పోవడంతో ఆమె పై కేసును కొట్టి వేస్తూ తీర్పును చెప్పారు. బట్న ప్రాసిక్యూషన్ను పబ్లిక్ ప్రాసి క్యూటర్ పోసాని రాధాకృష్ణమూర్తి నిర్వహించారు. కోర్టు లైజన్ ఆఫీసర్ ఎన్.వీరబాబు, కోర్టు డ్యూటీ ఆఫీసర్ వి.నాగేశ్వరావులు సహకరించారు.

## చెక్కు బౌన్స్ కేసులో వ్యక్తికి జైలు శిక్ష..

**కొత్తగూడెం లీగల్, డిసెంబర్14(కెరటం ప్రతినిధి)**

చెల్లని చెక్కును ఇచ్చిన కేసులో చెక్కు బౌన్స్ కావడంతో వ్యక్తికి ఏడాది జైలుశిక్షను విధిస్తూ కొత్తగూడెం మొదటి అదనపు జ్యూడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ ఏ.సుచరిత గురువారం తీర్పును చెప్పారు. తీర్పు వివరాలు ఇలా, కొత్తగూడెం పెద్దబజార్కు చెందిన ఐత రాజ్యలక్ష్మీ వద్ద భద్రాచలంకు చెందిన గుడుమాసు శత్రుఘ్నకుమార్ వ్యాపార నిమిత్తం 2013-11-16 తేదీన రూ.5 లక్షలు అప్పుగా తీసుకుని ప్రామిసరినోట్ వ్రాసి ఇచ్చారు. ఎన్నిసార్లు డబ్బులు అడిగినా తిరిగి చెల్లించలేదు. డబ్బులు తిరిగి ఇవ్వాలని డిమాండ్ చేయగా 2016 సెప్టెంబర్ 10 శత్రుఘ్న తన ఖాతాకు చెందిన ఎస్బీహెచ్ బ్యాంకు చెక్కును రూ.8,30,000, ఐత రాజ్యలక్ష్మికి ఇచ్చారు. ఆమె తన ఐసీఐసీఐ బ్యాంకు కొత్తగూడెం బ్రాంచిలో 2016-సెప్టెంబర్ 12 వ తేదీన జమ చేయగా అట్టి చెక్కు బౌన్స్ అయిందని, శత్రుఘ్నకుమార్ ఇచ్చిన చెక్కులో నగదు లేదని చెక్కును రాజ్యలక్ష్మికి వాపసు చేశారు. రాజ్యలక్ష్మి తన న్యాయవాది ద్వారా నోటీస్ పంపినప్పటికి డబ్బులు చెల్లించనందున కోర్టులో ప్రైవేట్ కేసును దాఖలు చేసింది. కోర్టులో విచారణ అనంతరం శతృఘ్న కుమార్పై నేరం రుజువుకాగా ఏడాది జైలుశిక్షతోపాటు ఐత రాజ్యలక్ష్మికి రూ.8,30,000 చెల్లించాలని జడ్జి తీర్పును చెప్పారు. ఫిర్యాధుదారు తరుపున న్యాయవాది ఎం.ఎస్.ఆర్ రవిచంద్ర వాదించారు.



## డిప్యూటి సీఎంకు శుభాకాంక్షలు తెలిపిన నూకల రంగారావు

**హైదరాబాద్, డిసెంబర్14(కెరటం ప్రతినిధి)**

ప్రజా భవన్ ప్రారంభోత్సవం సందర్భంగా గురువారం ఉదయం తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి భట్టి విక్రమార్కని పాల్వంచ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నూకల రంగారావు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ డిప్యూటీ చీఫ్ మినిస్టర్ మల్లు భట్టి విక్రమార్క మృదుస్వభావి, కష్టించి పనిచేసే తత్వం కలిగినవాడని, అపరిమిత మేధస్సుతో అంకితభావం కృషి దీక్షా దక్షతలతో ప్రజా నాయకుడిగా ఎదిగి అత్యంత ఉన్నత స్థానమైన డిప్యూటీ చీఫ్ మినిస్టర్ పదవిని అధిరోహించడం యావత్ దళిత జాతికే గాక ఉమ్మడి ఖమ్మం జిల్లాకే గర్వకారణమన్నారు. రాష్ట్ర డిప్యూటీ చీఫ్ మినిస్టర్గా అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం కృషి చేయాలని, భారత రాజ్యాంగ సృష్టికర్త భారతరత్న బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలను సాకారం చేసే విధంగా జన రంజక పరిపాలన అందించి ఇంకా ఉన్నత స్థానాలను అధిరోహించాలని పాల్వంచ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నూకల రంగారావు ఆకాంక్షించారు.

## 16న కోదండరాంకు భారీ సన్మాన సభ

**కొత్తగూడెం, డిసెంబర్14(కెరటం ప్రతినిధి)**

ఈ నెల 16 వ తేదీన భద్రాద్రి కొత్తగూడం జిల్లా దమ్మపేట మండలం సరోజనాపురం గ్రామంలో తెలంగాణ యూత్ జాయింట్ యాక్షన్ కమిటీ అధ్వర్యంలో తెలంగాణ ఉద్యమ రథ సారధి, తెలంగాణ జన సమితి అధినేత ప్రొఫెసర్ కోదండరాంకీ భారీ సన్మాన సభ నిర్వహిస్తున్నట్లు తెలంగాణ యూత్ జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర చైర్మన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పోనుగోటి సంపత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ యొక్క సన్మాన కార్యక్రమం మరియు బహిరంగ సభకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఉద్యమం మేధావులు ఉద్యమ నాయకులు హాజర వుతున్నారని, సన్మాన కార్యక్రమం మరియు బహిరంగ సభకు ముందుగా తెలంగాణ నిరుద్యోగ విద్యార్థి యువతతో ర్యాలీ, గిరిజన కోయ గోండు కళాకారులతో నిత్య ప్రదర్శన నిర్వహించబోతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి భారీ ఎత్తున తెలంగాణ విద్యార్థి నిరుద్యోగ యువత మలి దశ తొలిదశ ఉద్యమకారులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.